

మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గానికి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా ఎమ్మెల్యే పీఆర్కే సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈసందర్భంగా కుటుంబసభ్యుల నుంచి నామినేషన్ పత్రాలను అందుకుంటున్న దృశ్యం



మాచర్లలో నిర్వహించిన భారీ ర్యాలీలో ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్, రామకృష్ణారెడ్డి



మాచర్లలో పిన్నెల్లికి స్వాగతం పలికేందుకు ఎదురుచూస్తున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు

క్లుప్తంగా

గోగులపాడు గ్రామంలో వలంటీర్లు రాజీనామా



గురజాల : మండల పరిధిలోని గోగులపాడు గ్రామంలో వలంటీర్లు సోమవారం మూకుమ్మడిగా రాజీనామాలు అందించారు. సోమవారం సచివాలయంలో పంచాయతీ కార్యదర్శికి రాజీనామా పత్రాలు అందించారు. గ్రామంలో ఉన్న మొత్తం వలంటీర్లు రాజీనామా చేశారు. జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుని తీరుతామని వారు స్పష్టం చేశారు.

అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి

పిడుగురాళ్ల: అనుమానస్పదస్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన పిడుగురాళ్ల మండలంలోని తుమ్మలచెరువు పెద్దగ్రామాల మధ్య జరిగింది. సంఘటనకు సంబంధించిన పట్టణ ఎస్ఐ పఠాన్ రబ్బానీ ఖాన్ తెలిపిన వివరాల మేరకు మాచవరం మండలం మల్లవోలు గ్రామానికి చెందిన గంటల దాసు (40) అతని మేనత్త పెదగార్లపాడు గ్రామంలో ఇటీవలే మృతి చెందటంతో పెదకర్మ కార్యక్రమానికి వెళ్లేందుకు మల్లవోలు గ్రామం నుంచి ఆదివారం సాయంత్రం బయలుదేరాడు. దీంతో కూలీలు స్థానికులకు చెప్పటంతో పెదగార్లపాడు గ్రామస్తులు తమ బంధువుగా గుర్తించి పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం తెలుసుకున్న పట్టణ సీఐ జీవీ ఆంజనేయులు, ఎస్ఐ పఠాన్ రబ్బానీ ఖాన్‌లు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సంఘటనకు సంబంధించి వివరాలను సేకరించే కార్యక్రమంలో ఉన్నారు. మృతుని భార్య నవీన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పఠాన్ రబ్బానీ ఖాన్ తెలిపారు. మృతునికి భార్యతోపాటు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఇతను గ్రామంలో వ్యవసాయ కూలీ పనులతోపాటు పెయింటింగ్ పనులకు వెళ్తుంటాడని తెలిపారు.

వైఎస్సార్‌సీపీలో మైనారిటీ కుటుంబాలు చేరిక

పిడుగురాళ్ల : పిడుగురాళ్ల పట్టణంలోని 4,5 వార్డులలోని తెలుగుదేశం పార్టీకి చెందిన మైనారిటీ నాయకులు ఆ పార్టీ నాయకుల వైఖరి నచ్చక వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీలో చేరారు. పట్టణ వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సమయంలో సుమారు 30 మైనార్టీ కుటుంబాలు డీఆర్ బాజి, గొట్టిముక్కల పవన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పిడుగురాళ్లల్లో ..

పిడుగురాళ్ల: పట్టణంలోని జానపాడు రోడ్డులోని సయ్యద్ గోహర్ అలీ (ఖోరా మేస్త్రీ) స్వగృహంలో సోమవారం ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి నేతృత్వంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పల్నాడు జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఎండీ గఫార్, వైఎస్సార్‌సీపీ యువనాయకుడు సయ్యద్ ఆరీఫ్‌ల ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఖోరా మేస్త్రీ చేశారు.ముస్లింలకు వెన్నుదన్నుగా ఉండి ఆదుకునేది వైఎస్సార్‌సీపీ అని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు బచ్చేమేస్త్రీ, మున్సిపల్ కౌన్సిలర్లు షేక్ కరిముల్లా, వైఎస్సార్‌సీపీ నాయకులు షేక్ జాని, దరియావలి, బిలాల్, మతీన్, మణి తదితరులు పాల్గొన్నారు.

కారెంపూడి లో వైఎస్సార్ సీపీ శ్రేణుల కోలాహలం



కారెంపూడి : వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నామినేషన్ వేసిన సందర్భంగా కారెంపూడి మండలంలో సోమవారం పండుగ వాతావరణం నెలకొంది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వేలాదిగా కార్యకర్తలు పీఆర్కే నామినేషన్ కార్యక్రమానికి తరలివెళ్లారు. ఎంపీపీ బొమ్మిన సావిత్రి, జెడ్పీటీసీ షేక్ షఫీ, మండల పార్టీ అధ్యక్షుడు కొంగర సుబ్రమణ్యం, జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అక్బర్, మండల యువజన విభాగం అధ్యక్షుడు చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, మండల పార్టీ కార్యదర్శి పాతూరి రామిరెడ్డి, కొమ్ము చంద్రశేఖర్ తరలివెళ్లారు.

నాలుగోరోజు 4 నామినేషన్లు దాఖలు



గురజాల : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నాలుగో రోజు 4 నామినేషన్లు దాఖలు చేయడం జరిగిందని రెవెన్యూ డివిజన్ అధికారి, ఎన్నికల రిటర్నింగ్ అధికారి జి.వి రమణాకాంత్ రెడ్డి సూచించారు. ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి తరుపున గురజాల–దాచేపల్లి మార్కెట్ యార్డు చైర్మన్ కలకండ ఆంద్రెయ్య , తెలుగుదేశం పార్టీ తరుపున యరపతినేని శ్రీనివాసరావు, అఖిల భారతీయ జన సంఘ్ తరుపున నీరుమళ్ల శ్రీనివాసరావు, ఇండిపెండెంట్ అభ్యర్థిగా పసుపులేటి పిచ్చయ్యలు నామినేషన్ వేసినట్లు తెలిపారు.

టెన్త్‌లో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు



దేరంగుల యామిని



రాగిడి ప్రణీత్ హర్షన్



కోటా హారిక



కె. పుష్పలత



ఎన్. ఉమా మహేష్



ఎస్. శిల్ప



లావణ్య



రేవంత్

మాచవరం : పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి సత్తా చాటినట్లు ఎంఈఓ బి.రాజకుమారి తెలిపారు. మండలంలో మొత్తం 515 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వారిలో 443 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. 18 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించినట్లు చెప్పారు. మాచవరం జడ్పీ హైస్కూల్ విద్యార్థినీ దేరంగుల యామిని 585 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. మాచవరం జీకే పబ్లిక్ స్కూల్ విద్యార్థి రాగిడి ప్రణీత్ హర్షన్ 582 మార్కులు సాధించి రెండవ స్థానంలో, మోర్జంపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని కోటా హారిక 581 మార్కులు సాధించి మూడో స్థానంలో నిలిచారు. ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు.

ఏపీ మోడల్ పాఠశాలలో 99 శాతం ఉత్తీర్ణత

గురజాల : మండల పరిధిలోని పల్లెగుంత గ్రామంలో గల ఏపీ మోడల్ పాఠశాలలో 99 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి. ఉషశ్రీ తెలిపారు. పదవ తరగతిలో 73 మంది విద్యార్థులు పరీక్ష రాయగా వారిలో 72 మంది ఉత్తీర్ణత సాధించగా ఒక విద్యార్థి ఫెయిల్ అయినట్లు తెలిపారు. ఉప్పు వెంకట రామ్ చరణ్ 572 మార్కులు, ఎం. శ్రీజ 566 మార్కులు, ఎన్ లీల వినయ్ 562 మార్కులు సాధించినట్లు తెలిపారు. 24 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించినట్లు ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

సత్తా చాటిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

దాచేపల్లి : పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో స్థానిక ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారని ప్రిన్సిపాల్ ఎస్. రవికుమార్ తెలిపారు. పాఠశాల నుంచి 87మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వారిలో 86మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని వెల్లడించారు. వీరిలో కె. పుష్పలత 574, ఎన్. ఉమామహేష్ 571, ఎస్. శిల్ప 550 మార్కులు సాధించినట్లు చెప్పారు. 99 శాతం ఉత్తీర్ణత సాధించటంతో విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

సత్తా చాటిన గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల విద్యార్థినులు

విజయపురిసౌత్ : మాచర్ల మండలం ఎత్తిపోతల లోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు 10 వ తరగతి ఫలితాల్లో సత్తా చాటారు. పాఠశాల హెచ్ ఎం జి.దుర్గాభవాని సోమవారం విలేకరులతో మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలకు మొత్తం 41 మంది విద్యార్థినులు హాజరవగా 40 మంది విద్యార్థినులు పాస్ అయి 98శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు.ఏ. లావణ్య 536 మార్కులతో ప్రథమ స్థానంలో నిలవగా, డి.సంధ్య 511 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా 10 తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినులను ఆమె అభినందించారు.

64 శాతం ఉత్తీర్ణత

వెల్దుర్తి : పదో తరగతి పరీక్షల్లో మండలంలోని ఏడు జెడ్పిహెచ్ఎస్‌లో 404 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 258 మంది ఉత్తీర్ణత సాధించగా, 146 మంది ఫెయిలయ్యారు. మండలంలోని గుండ్లపాడు జెడ్పిహెచ్ఎస్‌లో విద్యనభ్యసించిన స్వప్నాబాయి 565 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. శిరిగిరిపాడు జెడ్పిహెచ్ఎస్‌లో విద్యనభ్యసించిన పి అనురాధ 564తో ద్వితీయ స్థానం సాధించింది. కండ్లకుంట జెడ్పిహెచ్ఎస్‌లో ఎస్ గాయత్రి 562 తృతీయ స్థానంలో నిలిచింది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన వీరిని పాఠశాల హెచ్ఎంలు, విద్యార్థులు అభినందించారు.

ప్రభుత్వ పాఠశాలల ప్రభంజనం

పిడుగురాళ్ల రూరల్: మండలంలోని బ్రాహ్మణపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థి రేవంత్ 584 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలలో మండలంలో ప్రథమ స్థానంలో నిలిచాడు. జూలకల్లు జిల్లా పరిషత్‌పాఠశాలలో చదువుతున్న భీమవరపు హారిక 578 మార్కులు సాధించి మండలంలోనే ద్వితీయస్థానంలో నిలిచింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

పదిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కీర్తి పతాక

కారెంపూడి : పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మండల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. స్థానిక ఆదర్శ పాఠశాల విద్యార్థిని షేక్ నౌసిన్ 576 మార్కులు, చినగార్లపాడు జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని జి కీర్తి 576 మార్కులు, ఒప్పిచర్ల జెడ్పీ హైస్కూల్ విద్యార్థినులు బి హరిప్రియ 576, బి మనోజ్ఞ 569 మార్కులు సాధించారు. కారెంపూడి జెడ్పీ హైస్కూల్ విద్యార్థి ఎస్‌డీ మొహమ్మద్ ఆర్షాఫ్ 567, పి నాగ యజ్ఞేష్ 564 మార్కులు సాధించారు. ఏపీఎస్‌డబ్లూఆర్ స్కూలు విద్యార్థి పి ప్రేమ్‌కుమార్ 563 మార్కులు, ఆదర్శ పాఠశాల విద్యార్థి ఆర్ సంతోష్‌నాయక్ 558, ఏపీటీడబ్లూ (బాలుర) పాఠశాల విద్యార్థి ఆర్ ఈశ్వర్ నాయక్ 555, ఆదర్శ పాఠశాల విద్యార్థి నరేంద్ర 553, కారెంపూడి జెడ్పీ హైస్కూల్ విద్యార్థి ఆర్ సతీష్ 530, కేజీబీవి విద్యార్థిని బి లక్ష్మీప్రసన్న 528, మిరియాల జెడ్పీ హైస్కూల్ విద్యార్థి వి నిరంజన్ 512 మార్కులతో ఆ పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చారు. వీరిలో ఎక్కువ మంది విద్యార్థులు రైతు కుటుంబ నేపథ్యం ఉన్నవారే కావడం గమనార్హం.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు : మండలంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 478 మందికి గాను 333 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రైవేటు పాఠశాలలతో కలుపుకుని మొత్తం 638 మంది విద్యార్థులలో 490 మంది 77 శాతం ఉత్తీర్ణత సాధించారు. చినగార్లపాడు జెడ్పీ విద్యార్థులు 29 మందికి గాను 20, మిరియాల జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు 18 మందికి 11 మంది, పెదకొదమగుండ్ల జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు 56 మందికి 33 మంది, ఒప్పిచర్ల జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు 54 మందికి 33 మంది, కారెంపూడి జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు 113 మందికి 61 మంది, ఏపీఎస్‌డబ్లూఆర్ స్కూలు విద్యార్థులు 56కు 48 మంది, కేజీబీవి విద్యార్థినులు 31 మందికి 25 మంది, ఆదర్శ పాఠశాల విద్యార్థులు 84 మందికి 73 మంది, ఏపీటీడబ్లూఆర్ (బాలుర) 14 మందికి 13 మంది, ఏపీటీడబ్లూఆర్ బాలికల పాఠశాల విద్యార్థులు 23 మందికి 15 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 500 మార్కులు పైన సాధించిన విద్యార్థులు 48 మంది ఉన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



ఆలయ ప్రాంగణంలో ప్రతిష్టిస్తున్న రాతిధ్వజస్థంభం

ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

దాచేపల్లి : నగర పంచాయతీ పరిధిలోని అలుగుమల్లెపాడులో శ్రీ భవానీ శంకరస్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. దేవాదాయశాఖ, గ్రామస్థుల ఆధ్వర్యంలో ఆలయ ప్రతిష్ట కార్యక్రమాలు కన్నుల పండువలా జరిపించారు. తొలుత గణపతి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వేద మంత్రాలతో ఆలయంలో శివలింగంతో పాటు పలు విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఆలయ ప్రాంగణంలో రాతిధ్వజం, టేకు ధ్వజస్థంబాలను ప్రతిష్ఠించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. శ్రీ భవానీ శంకరస్వామి దేవాలయం ప్రతిష్ఠ మహోత్సవంలో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి పాల్గొన్నారు. ఆలయ పూజారి నటరాజశర్మ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాసు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మాట్లాడుతూ చరిత్ర కలిగిన భవానీ శంకరస్వామి దేవాలయం నిర్మాణంలో తానుకూడా భాగస్వామి కావడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలు ఆశీర్వాదించి ఎమ్మెల్యేగా గెలిపించటం వలనే ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువచ్చి దేవాలయం నిర్మాణంకి తనవంతు కృషి చేశానని, ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ఆయన చెప్పారు. ఎమ్మెల్యే కాసు వెంట నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ, పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కొప్పుల సాంబయ్య, పార్టీ పట్టణ మాజీ కన్వీనర్ మునగా పున్నారావు, వైస్ చైర్మన్ కామెర బత్తిన విజయ్‌కుమార్, మాజీ సర్పంచ్‌లు మందపాటి రమేష్‌రెడ్డి, బుర్రి విజయ్‌కుమార్‌రెడ్డి, పార్టీ పట్టణ, మండల కన్వీనర్లు షేక్ సుభానీ, కోట కృష్ణ, గ్రామస్థులు ఐలయ్య, సదా పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా శ్యామల రవి కిశోర్‌రెడ్డి



పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్న శ్యామల రవి కిశోర్‌రెడ్డి

రెంటచింతల : మండల కేంద్రమైన రెంటచింతలకు చెందిన శ్యామల రవి కిశోర్‌రెడ్డిని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నియమిస్తూ సోమవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. శ్యామల రవికిశోర్ రెడ్డి మండల యూత్ అధ్యక్షులుగా 2007 నుంచి 2010 వరకు జగన్ యువసేన గుంటూరు జిల్లా అధ్యక్షులుగా పనిచేశారు. 2009 వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం నుంచి వై.ఎస్ కుటుంబంపై ఉన్న అభిమానంతో వైఎస్సార్‌సీపీ బలోపేతానికి అంకిత భావంతో కృషి చేశారు. ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా పార్టీ పరంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. మొదటి నుంచి జగన్‌కు వీరాభిమానిగా పేరు పొందిన శ్యామల రవి కిశోర్ రెడ్డి పలువురు పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తన వంతు చేయుతనందించారు. ఈ సందర్భంగా శ్యామల రవి కిశోర్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనకు పదవి రావడానికి కృషి చేసిన ఎంపీ ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, పల్నాడు జిల్లా అధ్యక్షులు, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, పార్టీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు పిన్నెల్లి వెంకటరామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామ కృష్ణారెడ్డి, నర్సరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్ విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి కృషి చేస్తానన్నారు.

విద్యుత్ అంతరాయానికి సహకరించండి

రెంటచింతల : వీటీఎస్ (విజయవాడ థర్మల్ స్టేషన్) నుంచి తాళ్లపల్లి 220 విద్యుత్ సబ్ స్టేషన్ వరకు నూతనంగా ఏర్పాటు చేస్తున్న టవర్‌లైన్ వల్ల మంగళవారం ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ అంతరాయానికి రెంటచింతల, గురజాల మండలాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏపి ట్రాన్స్‌కో డీఈ జె. హరిబాబు కోరారు. సోమవారం మండలంలోని పాలువాయి జంక్షన్ వద్ద ఆయన ఏఈ మస్తాన్‌వలీతో కలిసి పాలువాయి విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి వెళుతున్న విద్యుత్ లైన్‌ను పరిశీలించి మాట్లాడారు. విద్యుత్ వినియోగదారులు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా వారి కనీస అవసరాలకు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. నాణ్యమైన విద్యుత్ సరఫరాకు ఉన్నతాధికారులు చేపట్టిన చర్యల్లో భాగంగా ఈ టవర్‌లైన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.



నేడు విద్యుత్ కోత

గురజాల : గురజాల, రెంటచింతల మండలాల పరిధిలోని గ్రామాల్లో మంగళవారం విద్యుత్ కోత నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ షేక్ మస్తాన్ వలి సూచించారు. ఎపి ట్రాన్సుకో వారు అత్యవసరంగా తాళ్లపల్లి నుంచి వచ్చు విద్యుత్ లైన్‌కు కొత్త టవర్స్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. కావున విద్యుత్ సౌకర్యానికి కొంత మేరకు ఆటంకం కలుగు కావున విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని కోరారు.

పాలువాయి జంక్షన్‌లో వాహనాల తనిఖీ



రెంటచింతల : మండల పరిధిలోని పలు గ్రామాల్లో సోమవారం మండల ఎన్నికల నియమ నిబంధనల పర్యవేక్షణ అధికారి కె. పాపయ్య నేతృత్వంలోని బృందం ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పాపయ్య మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటిస్తూ ఎన్నికల ప్రవర్తనా నియమాళిని పటిష్టంగా అమలు చేయడంలో భాగంగా తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. వాహనాల్లో భారీగా నగదు, మద్యం, బంగారం, వెండి వస్తువుల తరలింపును నియంత్రించేందుకు చర్యలు చేపట్టామన్నారు. మండల ప్రజలు కూడా ఎక్కడైనా ఎన్నికల నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యతిరేక పనులకు పాల్పడుతుంటే నూతనంగా ఏర్పాటు చేసిన సి-విజిల్ యాప్ ద్వారా సమాచారం ఇస్తే వెంటనే తమ బృందం క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో ఎన్నికల సంఘం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వీడియో తీయడం జరుగుతుందన్నారు.

తుమ్మకోటలో వివాహిత హత్య



హత్యకు గురైన వివాహిత మృతదేహాన్ని పరిశీలిస్తున్న గురజాల డీఎస్పీ పల్లపురాజు

రెంటచింతల : మండలంలోని తుమ్మకోట గ్రామంలో సోమవారం తెల్లవారుజామున ఓ వివాహిత మహిళ కుంకులగుంట భారతి (40) హత్యకు గురైన సంఘటన జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం రాత్రి 10గంటల సమయంలో పెళ్లింటి నుంచి శివ భార్య భారతి, పిల్లలతో కలిసి ప్రక్క వీధిలో ఉన్న అత్త అన్నపూర్ణమ్మ ఇంటికి వెళ్లారు.అర్ధరాత్రి 1గం.సమయంలో బంధువులు నిద్రలేచి చూడగా భారతి ముఖం చిద్రమై మృతి చెంది ఉంది. వ్యవసాయ పనిముట్లు అయిన నాగలి కర్రతో తలపై బలంగా కొట్టడం వల్ల భారతి మృతి చెందినట్లు పోలీసులు భావిస్తున్నారు. పోలీసు కుక్కలను పిలిపించగా కొత్తగంగరాజుపల్లెవైపు హంతకులు వెళ్లినట్లు కుక్కలు చూపాయి. మృతిరాలికి కుమారుడు మధు, కుమార్తె శ్రీలక్ష్మీ ఉన్నారు. సంఘటన స్థలానికి గురజాల డీఎస్పీ పల్లపురాజు, కారెంపూడి సీఐ చిన్నమల్లయ్య పరిశీలించారు. మృతిరాలి భర్త శివ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కె. వెంకటనారాయణరెడ్డి తెలిపారు. గురజాల ప్రభుత్వ ఆస్పత్రిలో శవ పంచనామా చేయించి మృతదేహాన్ని ఆమె కుటుంబ సభ్యులకు అప్పగించారు.

దళితుల ఆత్మగౌరవం పెంచిన మహేష్‌రెడ్డి

గురజాల : దళితుల ఆత్మగౌరవం పెంచిన నాయకుడు ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అని గురజాల, దాచేపల్లి మార్కెట్ యార్డు డైరెక్టర్ కలకండ ఆంద్రెయ్య అన్నారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి తరపున కలకండ ఆంద్రెయ్య నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందించారు. అనంతరం ఆంద్రెయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వంలో దళితులకు ఒక్క నామినేటెడ్ పదవి కూడా ఇవ్వలేదని, వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఏడుగురికి నామినేటెడ్ పదవులు ఇవ్వడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు వైఎస్సార్‌సీపీలో ఎస్సీలకు విలువ లేదని మాట్లాడటం సరికాదన్నారు. వైఎస్సార్‌సీపీలో ఎస్సీలకు సముచిత స్థానం కల్పించడం జరిగిందన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మార్కెట్ యార్డు చైర్మన్ కలకండ ఆంద్రెయ్య

పీఆర్కే నామినేషన్‌కు భారీగా తరలిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు



పశర్లపాడు నుంచి బైక్ ర్యాలీగా పీఆర్కే నామినేషన్‌కు తరలివెళ్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

రెంటచింతల: మాచర్ల పట్టణంలో ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అధ్యక్షులు, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నామినేషన్ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి వైఎస్సార్ సీపీ శ్రేణులు భారీగా తరలివెళ్ళారు. సుమారు 150కు పైగా వాహనాల ద్వారా, వందల సంఖ్యలో ద్విచక్ర వాహనాలపై మండుతున్న ఎండను సైతం లెక్కచేయకుండా జై జగన్, జై పీఆర్కే అంటూ నినాదాలు చేస్తూ మాచర్లకు తరలి వెళ్లారు. రెంటాల, మిట్టగుడిపాడు, రెంటచింతల, మల్లవరం పశర్లపాడు, జెట్టిపాలెం, పాలువాయి, మంచికల్లు, తుమ్మకోట, గోలి, పాలువాయిగేటు తదితర గ్రామాలనుంచి పెద్ద సంఖ్యలో బైక్ ర్యాలీలుగా పీఆర్కే నామినేషన్‌కు బయలుదేరి వెళ్ళారు. తరలివెళ్ళిన వారిలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శౌంఠిరెడ్డి నర్సిరెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు గొట్టం బ్రహ్మారెడ్డి, ఎంపీపీ పి. సంపూర్ణమ్మ, వైస్ ఎంపీపీ ఏరువ శౌర్రెడ్డి, మాజీ జడ్పీటీసీ నవులూరి భాస్కర్‌రెడ్డి, పార్టీ జిల్లా నాయకులు పూజల రామయ్య, దాసరి చౌడేశ్వరి, చల్లా మట్టారెడ్డి, మోర్తల ఉమ, దుర్గి మార్కెట్‌యర్డు వైస్ చైర్మన్ ఆదూరి ఇన్నారెడ్డి, యార్డు డైరెక్టర్లు వెన్నా వెంకటేశ్వరరెడ్డి, కొక్కెండ్ల బ్రహ్మం , మండల యూత్ అధ్యక్షుడు కొమ్మారెడ్డి సతీష్ రెడ్డి, మాజీ సర్పంచ్ అల్లం ప్రతాప్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

పీఆర్కే నామినేషన్‌కు తరలి వెళ్లిన నాయకులు

వెల్దుర్తి: వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థరెడ్డికి మండల పరిషత్ అధ్యక్షుడు అలుగుమల్లి సంజీవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కోట్ల పాపిరెడ్డి ఆధ్వర్యంలో శిరిగిరిపాడులో సోమవారం ఘన స్వాగతం పలికారు. బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడి నామినేషన్ కార్యక్రమానికి ప్రకాశం జిల్లా యర్రగొండ పాలెం నుంచి మాచర్లకు వస్తుండగా మార్గమధ్యంలోని శిరిగిరిపాడులో ఘన స్వాగతం పలికారు. నామినేషన్ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి వేలాది మాచర్లకు తరలివెళ్ళారు. కెపిగూడెం నుంచి జెడ్పీటిసిలు బాలునాయక్, మండ్లి పెద మల్లుస్వామి ఆధ్వర్యంలో వందలాది మంది వాహనాల్లో మాచర్లకు ళ్ళారు. పీఆర్కే స్వగ్రామం నుంచి సర్పంచ్ పిన్నెల్లి వెంకటరెడ్డి, మాజీ జెడ్పీటీసీ బొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి, మోదుగుల వెంకటరెడ్డిల ఆధ్వర్యంలో వేలాది మంది తరలి వెళ్ళారు. మాచర్ల మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, మాజీ మాచర్ల మార్కెట్ యార్డు చైర్మన్ పల్లపాటి గురుబ్రహ్మం, మాజీ ఎంపీపీ చింతా శివరామయ్యల ఆధ్వర్యంలో ఉప్పలపాడు, గొట్టిపాళ్ళ, గుండ్లపాడు గ్రామాల నుంచి అధిక సంఖ్యలో తరలివెళ్ళారు. మండల పరిషత్ ఉపాధ్యక్షుడు రాయంకుల గోపాల్ ఆధ్వర్యంలో పట్లవీడు, యర్రబాలెం గ్రామం నుంచితరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు పులుసు నారాయణరెడ్డి, బొమ్మిరెడ్డి రామాంజిరెడ్డి, నాయకులు, కార్యకర్తలున్నారు.



శిరిగిరిపాడులో బైరెడ్డి సిద్ధార్థరెడ్డికి ఘన స్వాగతం పలుకుతున్న ఎంపీపీ సంజీవరెడ్డి

జనసేనకు బత్తుల వెంకయ్య రాజీనామా

– ఎమ్మెల్యే కాసు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిక



దాచేపల్లి : మండలంలోని గామాలపాడుకి చెందిన బత్తుల వెంకయ్య జనసేన పార్టీ మండల శాఖ కార్యదర్శి పదవికి సోమవారం రాజీనామా చేశారు. టీడీపీతో జనసేన పొత్తును వ్యతిరేకిస్తూ రాజీనామా చేసిన వెంకయ్య స్థానిక ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వెంకయ్య భార్య లక్ష్మీ గామాలపాడు వార్డు మెంబర్‌గా గెలిచారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి తాను పార్టీలో చేరినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు మందపాటి దుర్గారావు, జక్కా ఆశోక్, వేల్పుల చైతన్య, పి. బ్రహ్మానాయుడు, బొజ్జా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

